
Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:12(3), December, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

# ప్రాచీన సాహిత్యం – సత్య వాక్యము

డా॥ జి. హరిబాబు
తెలుగు అధ్యాపకులు,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల, రావులపాలెం
డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

మానవ జీవన పరిణామక్రమంలో సాంఘిక జీవన విధానం ప్రారంభమైన నాటినుండి నేటి నవనాగరిక జీవన దశలోనూ పాలకులున్నారు. మానవులు గుంపులుగానూ, గూడెములగానూ, పల్లెలుగానూ, పట్టణాలుగానూ, రాజ్యాలుగానూ, దేశాలుగానూ విస్తరించబడి విరాజిల్లుతూ ఉన్నారు. ఈ ప్రతి దశలోనూ నాయకులు, పాలకులు ఉన్నారు. ప్రతి దశలో ఆయా మానవులను పాలించిన పెద్దల, నాయకుల, లక్షణాలు, గుణాలు, బుద్ధులు ఆ ప్రజలు అందిపుచ్చుకొని జీవిస్తారు. పాలకుల ప్రభావం ప్రజలపై పడుతుంది. **“తల్లి గేదె చేలో మేస్తే, దూడ గట్టున మేస్తుందా”**? కనుక పాలకుడు నీతిమంతుడైతే రాజ్యంలో ప్రజలు కుడా మంచిగా ఉంటారు. మానవ జీవితంలో సత్యవాక్కు చాలా ప్రధానమైంది. సత్యవాక్కు చట్టం అయినది. చట్టంలోని సెక్షన్లు అన్నీ సత్యవాక్కు చుట్టూ తిరుగుతాయి. భూలోకంలో మనుషులు చేసే తప్పులకు న్యాయస్థానాలు విధించే శిక్షలు, సాక్షులుచెప్పే సత్యవాక్కు మీద ఆధారపడి ఉంటాయి.

భారతీయ పురాణ ఇతిహాసాల్లో సత్యవాక్కు గురించి ఎన్నో కథలు వింటూ, చదువుతూ ఉంటాము. ఆడినమాట తప్పకుండా ఉండుటకోసం రాజ్యాలు, ప్రాణాలు పోగొట్టుకున్న మహాపురుషులు, చక్రవర్తులు, రాజులు ఉన్నారు. అలాంటి పుణ్యాత్ముల పాలనలో ప్రజలు తమ జీవితాలను తరించారు. ఆ కాలాలు స్వర్ణయుగాలుగా చరిత్రకెక్కాయి. అలనాటి పుణ్యపాలకులు మరణించి, దివితారలై దివిటీలుగా వెలుగొందుచున్నారు. **“ఆదికవి నన్నయ”** చే అనువదించబడిన శ్రీమదాంధ్రమహాభారతము ఆదిపర్వంలో సత్యవాక్కు గురించి చెప్పిన పద్యం.

**“ నుతజలపూరితంబులగు నూతులు నూఱిటికంటె సూనృత!
వ్రత! యొక బావి మేలు మరి బావులు నూఱిటికంటె నొక్క స
త్క్రతువది మేలు తత్క్రతు శతంబునకంటె సుతుండు మేలు త
త్సుత శతకంబు కంటె నొక సూనృత వాక్యము మేలు సూడగన్”**

**భావం :–** మంచి నీటితో నిండిన చేదుడు బావులు వందకన్నా ఒక దిగుడు బావి మేలు. అలాంటి బావులు వందకన్నా ఒక మంచి యజ్ఞము మేలు. అటువంటి యజ్ఞాలు వందకన్నా మంచి గుణవంతుడైన కొడుకు ఒక్కడు

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:12(3), December, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

Cover Page

ఉండటం మంచిది. అలాంటి మంచికొడుకులు వందమంది కన్నా, ఒక్క సత్యవాక్యము మేలు ! అని శకుంతల తన భర్త దుష్యంత మహారాజుకి వివరిస్తుంది.

ప్రజాపాలనలో ప్రభువైన రాజుకి నీటి వసతులు, రాజ్యం సంక్షేమంకోసం నిర్వహించే యజ్ఞాలు, తరువాత తరంకోసం ఉద్భవించే కొడుకు చాలాముఖ్యం. కాని వాటి అన్నిటి కన్నా రాజుకి సత్యవాక్పరిపాలన చాలా ముఖ్యమని గ్రహించవచ్చు. రాజు అసత్యమాడటం రాజద్రోహం అవుతుంది. రాజద్రోహం వలన రాజ్యం అంతరిస్తుంది. అసత్యమాడని పాలకులుండటం ప్రజల పుణ్యఫలం. విశ్వామిత్ర మహర్షి, మేనకకు పుట్టిన బిడ్డ శకుంతల. శకుంతల కన్వమహర్షి కూతురుగా అతని ఆశ్రమంలో పెరుగుతుంది. కనుకనే అసత్యమాడటం నేరంగా, నీచంగా భావిచింది. ఋషులు తమ స్వార్ధం గురించి ఆలోచించకుండా సమాజశ్రేయస్సు గురించి ఆలోచించేవారు. రాజ్యపాలకుడైన రాజుకి నిత్యం సలహాలు ఇస్తూ ఉండేవారు. రాజులు కూడా ఋషులు చెప్పినట్లు నడుచుకునేవారు. దుష్యంత మహారాజు కూడా కావాలని అసత్యమాడడు. తనకు శకుంతలకు వివాహామైన విషయం బహిర్గతం కావాలని, ఆ వివాహం ధర్మబద్ధమైనది నిజ నిరూపణకోసం శకుంతల ఎవరో తనకు తెలియదన్నట్లుగా మాట్లాడుతాడు. వారి ఇద్దరకు పుట్టిన మహా యోధుడే భరతుడు. భరతుడు ఏలిన దేశమే భారతదేశం. అసత్యమాడని పాలకులు, అసత్యమాడని ప్రజాసంఘాలు పూర్వకాలంలో ఉండేవి.

సంస్కృతంలో **"భర్తృహరి"** రచించిన **"సుభాషితత్రిశతి"**ని **"సుభాషిత రత్నావళి"** అనే పేరుతో **ఏనుగు లక్ష్మణ కవి** అనువదించారు. అందులో సత్యవాక్కు గురించి చక్కగా వివరించారు.

**"భూషలు గావు మర్త్యులకు భూరి మయాంగద తారహారముల్**
**భూషిత కేశపాశ మృదు పుష్పసుగంధ జలాభిషేకముల్**
**భూషలు గావు పూరుషుని భూషితుఁజేయుఁ బవిత్రవాణి, వా**
**గ్భూషణమే సుభూషణము, భూషణముల్ నశియించు నన్నియున్"**

**భావం :–** మనుషులకు, గొప్పవైన భుజకీర్తులు గాని, నక్షత్రాలువంటి మణులు మాణిక్యాలు, ముత్యాలు గాని, మృదువైన పుష్పాలతో అలంకరించబడిన

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:12(3), December, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

జడలు గాని, పన్నీటితో అభిషేకాలు గాని, అందాన్ని ఇవ్వవు. ఇవి ఏవికూడా మనిషిని అలంకరించలేవు. పవిత్రమైన మాట, సత్యవాక్కు, ఇతరుల్ని నొప్పించకుండా ఉండే మాట మాత్రమే మనిషిని అలంకరిస్తుంది. భౌతికమైన అలంకారాలన్నీ నశించిపోతాయి సత్యవాక్కు మాత్రమే మనిషికి మంచి అలంకారం. ఆధునిక ప్రజాస్వామ్య దేశంలో నాయకులు పదివ్రేళ్ళకు పది ఉంగరాలు, మెడలో పులిగోరుతో నిండిన బంగారు మోకులు ధరించి దర్శినమిస్తుంటే వారిని చూసిన ప్రజలు గొప్పగా కీర్తిస్తున్నారు. ఎన్ని అబద్ధాలు ఆడినా ప్రజలు వాటిని పట్టించుకోవడంలేదు. ఎంతటి అసత్యవాదులైనా, ప్రజాధనాన్ని దోచుకొనే దొంగలైనా ప్రజలు వాటిని పట్టించుకోకుండా, అలాంటి నాయకులనే తమ పాలకులుగా ఎన్నుకొంటున్నారు. నరకాసురుడు, బకాసురుడు, రావణాసురుడు, మహిశాసురుడులాంటి నాయకులను ఏరి కోరి సింహాసనం మీద కూర్చోబెడుతున్నారు. ప్రజల మాన, ధన, గౌరవాలను కాలరాసే ఖర్కసులే నేటి నాయకులు.

శబ్దశాసనుడు ఆదికవి నన్నయ్య రచించిన ఆంధ్రమహా భారతము, సభాపర్వంలో " **నారద మహర్షి ధర్మరాజుకు** " రాజధర్మం గురించి ప్రభోదిస్తాడు. నారద మహర్షి కూడా సత్యవాక్కు గురించి చక్కగా వివరిస్తాడు.

**" నాస్తిక్యం, బనృతంబు, ప్రమాదం, బాలస్యం, బనర్థజ్ఞుల తోడి చింతనంబు, క్రోధంబు, దీర్ఘచింత, దీర్ఘసూత్రత, యెఱుకగలవారి నెఱుంగమి, యర్థంబులయం దనర్థకచింత, నిశ్చితకార్యంబులు సేయమి, మంత్రబుల రక్షింపమి, శుభంబులఁ బ్రయోగింపమి, విషయంబులం దగులుట, యనంబరఁగిన పదు నాలుగు రాజదోషంబులఁ బరిహరింతె యని యడిగిన నారుదునకు ధర్మరా జిట్లనియె.**

**<u>భావం :-</u>** దేవుణ్ణి నమ్మకపోవటం, అబద్ధము చెప్పడం, ఏమరపాటుతో ఉండటం, సోమరితనం కలిగి ఉండటం, అజ్ఞానులతో కలసి ఆలోచించటం, కోపంగా ఉండటము, ఎక్కువకాలం దు:ఖించటం, చేయవలసిన పనుల గురించి ఎక్కువసేపు ఆలోచించటం, తెలివి గలవారిని గుర్తించకపోవటం, ప్రయోజనకర విషయాల్లో అప్రయోజనంగా ఆలోచించటం, నిర్ణయించిన పనులు చేయకపోవటం, రహస్య ఆలోచనలు రక్షించకుండా ఉండటం, శుభకార్యాలను జరిపించకపోవటం, ఇంద్రియ సుఖాల్లో చిక్కుకోవటం అనే

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:12(3), December, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

పదునాలుగు రాజదోషాలను విడిచిపెడుతున్నావు కదా! అని నారదుడు ధర్మరాజుకు ప్రభోదిస్తాడు.

రాజు అబద్ధము చెప్పటం అనేది, పెద్ద రాజ దోషం అంటాడు. అబద్ధాలు చెప్పడం వలన రాజుపై ప్రజలకు, మంత్రులకు, సైనికులకు, పండితులకు విశ్వాసం పోతుంది. రాజుపట్ల గౌరవం పోతుంది. దొంగగా భావిస్తారు. ప్రజావిశ్వాసం పొందని రాజు, రాజ్యభ్రష్టుడు అవుతాడు. రాజ్యంలో శాంతి భద్రతలు నశిస్తాయి. రాజ్యాలు కూలిపోతాయి. సత్య ప్రవర్తన అనేది సర్వప్రజలకు చెందినది. సత్యం మాట్లాడటం వలన సర్వసుఖాలు లభిస్తాయి.

**"కవిబ్రహ్మ తిక్కన సోమయాజి విరచితమైన ఆంధ్రమహాభారతము ఉద్యోగపర్వంలో"** శ్రీకృష్ణుడు రాయబారిగా కౌరవసభకు వెళ్ళి భీష్మునితో మాట్లాడుతూ సత్యవాక్కు గురించి చక్కగా వివరిస్తాడు.

**" సారపు ధర్మమున్ విమలసత్యము బాపము చేత బొంకుచే**
**బారము బొందలేక చెడబారినదైన యవస్థ, దక్షులె**
**వ్వార లుపేక్షసేసిరది వారలచేటగు గాని ధర్మని**
**స్తారకమయ్యు సత్య శుభదాయకమయ్యును దైవ ముండెడున్".**

**<u>భావం :-</u>** శ్రేష్ఠమైన ధర్మం, నిర్మలమైన సత్యం, పాపముచేత, అబద్ధంచేత అమలుకాకుండా చెడిపోయే పరిస్థితిలో ఉన్నపుడు, దానిని రక్షించగల సమర్థులు ఉండి కూడా కాపాడకుండా నిర్లక్ష్యం చేస్తే అది వారికే చెడును కలిగిస్తుంది. ధర్మాన్ని, సత్యాన్ని కాపాడటానికి ఎల్లప్పుడూ దేవుడు ఉంటాడు.

మహాభారతంలో అబద్ధాలు ఆడి జూదంలో కౌరవులు పాండవులను ఓడిస్తారు. నిండు కొలువులో ద్రౌపది వస్త్రాలను తొలగిస్తారు. ఆ సమయంలో భీష్ముడు, ద్రోణుడు, కృపాచార్యుడు, ధృతరాష్ట్రుడు అనేకమంది పెద్దలు ఉన్నారు. అక్కడ జరుగుచున్న అన్యాయాలను, అధర్మాలను ఆపగల శక్తి ఉండి కూడా ప్రేక్షకపాత్ర పోషించారు. ధుర్యోధనాధులకు అడ్డుచెప్పకుండా ఊరకుండిపోయారు. వారు వహించిన నిర్లక్ష్యం వలన, తరువాత యుద్ధం జరిగింది. ఆ యుద్ధంలో సమర్థులైన పెద్దవాళ్ళు అందరూ మరణించారు. అబద్ధాలు, అన్యాయాలు, అధర్మాలు అన్నీ అగ్నిజ్వాలలై, ప్రళయహోరులై కౌరవపక్షం వారిని దహించివేసింది. న్యాయానికి, సత్యానికి, సధర్మానికి,

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:12(3), December, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

తాత, పెద్దనాన్న, అన్నతమ్ముడు, గురువు, శిష్యుడు, మనవాళ్ళు అన్నటువంటి భేదం ఉండదు అనడానికి నిలువెత్తు సాక్ష్యం మహాభారత యుద్ధం. ఇతిహాసం అంటే ! జరిగిన చరిత్ర. మహాభారతం ఒక చరిత్ర, గత చరిత్ర స్మరణతో వర్తమానం – భవిష్యత్తు నడచినప్పుడే మానవ మనుగడ సుభీక్షమవుతుంది.

13వ శతాబ్దంలో **"బద్దెన"** కవి రచించిన **" సుమతి శతకంలో "** సత్యవాక్కు గురించి అద్భుతంగా చెప్పటం జరిగింది.

**" మాటకు బ్రాణము సత్యము**
**కోటకు బ్రాణంబు సుభట కోటి ధరిత్రిన్**
**బోటికి బ్రాణము మానము**
**చీటికి బ్రాణంబు వ్రాలు సిద్ధము సుమతి "!**

**భావం :–** నోటి మాటకు ప్రాణం అబద్ధం ఆడకుండా సత్యమును పలుకుట. సమర్ధమైన మంచి భటులు రాజకోటకు ప్రాణం లాంటివారు. ఏ స్త్రీకి అయినా తన మానాన్ని కాపాడుకోవడమే ప్రాణం. ఒక చీటిని వ్రాసి ఇస్తే అందులో ఉండే చేవ్రాలు సంతకం దానికి ప్రాణం.

సుమతి శతకంలోని ఒక్కొక్క పద్యం ఒక్కొక్క సూక్తిని ప్రభోదిస్తుంది. సూక్తి జీవితాన్ని మార్చివేస్తుంది. నోట్లో నరంలేని నాలుక ఉంది కదా! యని ఎలాపడితే అలామాట్లాడకూడదు. ప్రతి మనిషి సత్యం మాట్లాడాలి. సత్యం మాట్లాడే మనిషిని సంఘం గౌరవిస్తుంది. అతని చెలిమి కోరుకుంటుంది. మాటకు ప్రాణము సత్యం పలుకుట! అంతేకాదు ఆ సత్యం మనిషి ప్రాణాన్ని కూడా కాపాడుతుంది. చిన్నప్పుడు తాతయ్య, నానమ్మ చెప్పే **"నాన్న పులి వచ్చే"** కథలో కొండయ్య అసత్యం చెప్పడం వలన ఒక గొర్రె నిండు ప్రాణం కోల్పోయింది. పులికి ఆహారం అవుతుంది. తరువాత కొండయ్య సత్యం పలుకుతాడు ! కాని "తరువాత పలికిన సత్యం ముందు చెప్పిన అబద్ధం వెనుక మరణిస్తుంది".

బలిజేపల్లి లక్ష్మీకాంతంగారు రచించిన **"సత్యహరిశ్చంద్రీయ"** నాటకంలో సత్యవాక్కు కోసం హరిశ్చంద్రుడు సర్వరాజ్య సంపదలు పోగొట్టుకుంటాడు అసత్యం ఆడకుండా ఉండుటకోసం భార్యాపుత్రుడిని అమ్మేస్తాడు. తానుకూడా కాటికాపరిగా అమ్ముడుపోతాడు. విశ్వామిత్ర మహర్షికి ధనం ఇవ్వవలెను అన్న దానికి సాక్ష్యాలుగాని, పత్రాలుగాని

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:12(3), December, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

ఉన్నాయా, అని కాలకౌశికుడు ప్రశ్నించినపుడు దానికి సమాధానంగా హరిశ్చంద్రుడు **" సత్యశీలమే పత్రము, మా యుభయుల చిత్తములే సాక్ష్యములు"** అని చెబుతాడు. హరిశ్చంద్రుదు–విశ్వామిత్రుడు ముఖాముఖి మాట్లాడుకొన్న మాటలకు తమ పవిత్ర హృదయాలే సాక్షీభూతములు

**ముగింపు :–**

కొన్ని వేల సంవత్సరాల నుండి నడుస్తున్న చరిత్రలో సత్యవాక్య పాలకులున్నారు. నేటి ప్రజాస్వామ్య పాలనలో నీచ నికృష్ట దొంగ పాలకులను సింహాసనం మీద **"వోటు"** అనే ఆయుధాన్ని ఎక్కుపెట్టి ఎక్కిస్తున్నారు. నీతిని బోధించే గురువులను పూజించక హేళన చేస్తున్నారు. రాక్షసులు రాజ్యమేలుతుంటే, జ్ఞానాన్ని ఆర్జించే విద్యార్ధులు వీధి గుండాలవుతున్నారు. ప్రజలు ప్రేక్షకులయ్యారు. సత్యం పలికే మానవుడు మచ్చుకైనా లేకుండా పోయాడు. సత్యం కలియుగంలో కాటికెళ్లింది. కాటిలో కాపలాగా ఉన్న " శివుడి త్రిశూలం నుండి సత్యం తిరోగమనమయ్యేది ఎన్నడో "......

**ఆధారగ్రంథాలు :–**

**1. "తెలుగుజాతి వివేకం" – రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం.**
**2. "సాహితీ వసంతం" – డిగ్రీ మొదటి సంవత్సరం పుస్తకం, మారుతీ పబ్లికేషన్స్.**
**3. "సత్యహరిశ్చంద్రీయ నాటకం" – బలిజేపల్లి లక్ష్మీకాంతం గారు**